keratam.in www.digital.keratam.in

# కెరటం

శుక్రవారం, 07 ఏప్రిల్ 2023 | పేజీలు 08



## ప్రభుత్వ ఉద్యోగాల అభ్యర్థులకు

# పెద్దన్నలా..

### కొత్తగూడెం జిల్లా యువతకు గడల భరోసా...




**గడల సేవలకు జనం జేజేలు..**

- సేవా కార్యక్రమాలతో పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటున్న ఆర్‌ఎంపి కొడుకు..
- జిల్లా గ్రంథాలయంలో ఉచిత భోజనం, వైఫై
- నోరూరించే వంటకాలతో రోజుకు 250 మందికి అందజేత
- ప్రభుత్వ ఉద్యోగాల అభ్యర్థులకు 'జీఎస్ఆర్' చేయూత
- వారానికో గ్రాండ్ టెస్ట్‌తో అభ్యర్థుల ప్రతిభకు మెరుగు..
- లైబ్రరీకి కుర్చీలు.. అభ్యర్థులకు మెటీరియల్ అందజేత



శామ్, ఏప్రిల్06(కెరటం ప్రతినిధి)

**ఈ ప్రాంత బిడ్డలంతా.. అరకొర సౌలత్‌ల మధ్య బతికేవారే.. నడుం వచ్చి పనిచేయనిదే నాలుగు వేళ్లు నోట్లోకి పోలేని పరిస్థితి ఇక్కడి వాళ్లది. అనాదిగా ఇదే తీరున సాగుతున్న తమ కుటుంబాల ముఖచిత్రాలను మార్చాలన్న అకుంఠిత దీక్షతో సర్కారు కొలువు పట్టాలన్న కసితో పెట్టేబేడా సర్దుకుని పట్నాలకు పయనమై నిద్రాహారాలు మాని కోచింగ్ సెంటర్లలో.. లైబ్రరీల్లో కుస్తీ పడుతున్న అభ్యర్థులు కొందరైతే.. పట్నాలకు పోయి ఫీజులు కట్టి చదువుకోలేక.. ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలన్న పట్టుదలతో జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలోనే పరీక్షలు సన్నద్ధం అవుతున్న వారు మరికొందరు. సుదూర ప్రాంతాల నుంచి ఉదయం నాస్తా తిని లైబ్రరీలకు చేరుకుని పుస్తకాలతో కుస్తీ పట్టి.. మధ్నాహ్నం ఏ బేకరికో.. ఏ చిన్న కాకా హోటల్‌కు వెళ్లి కడుపునింపుకుని మళ్లీ ప్రిపరేషన్‌లో మునిగిపోతున్నారు. కొంత మంది ఖాళీ కడుపుతోనే చదువుకుంటున్నారు. నిరుద్యోగ యువతకు చేయూత ఇవ్వాలన్న ఆలోచనతో పెద్దన్నలా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు భరోసా కల్పించి మధ్యాహ్నం నోరూరించే రుచికరమైన వంటకాలతో ఏర్పాటు చేసి బాసటగా నిలిచారు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు. గత రెండు నెలలుగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలపై కెరటం ప్రత్యేక కథనం..**



రాష్ట్రంలో ప్రస్తుతం సర్కార్ కొలువుల జాతర మొదలవడంతో జిల్లా కేంద్రంలోని లైబ్రరీలో గత ఆరు నెలల నుంచి అభ్యర్థులు పోటీ పడి మరీ చదువుతున్నారు. పేద కుటుంబాలకు చెందిన అభ్యర్థులు కావడంతో ప్రభుత్వ గ్రంథాలయమే వీరికి ఆశ్రయమయ్యింది. అభ్యర్థులు పడుతున్న అవస్థలను గుర్తించిన రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ గడల శ్రీనివాసరావు బాసటగా నిలిచారు. జీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి ఉచితంగా భోజనం, వైఫై సౌకర్యాన్ని కల్పించి పెద్దన్నలా నిలిచారు. గతంలో కాకా హోటళ్లల్లో.. బేకరీల్లో దొరికే వాటిని తిని కడుపునింపుకుని పుస్తకాలతో కుస్తీ పట్టే అభ్యర్థులు నేడు కడుపునిండా తిని ఎంచుకున్న లక్ష్యం వైపు గురిపెడుతున్నారు. అంతేకాదు చదువులో తమ ప్రతిభను పరీక్షించుకుని మరింత మెరుగు పరుచుకునేలా అభ్యర్థులకు వారానికో మాక్ టెస్టు నిర్వహిస్తున్నారు. దీంతో వారిలో మరింత కసి పెరిగి పోటీ పడి చదువుతూ ముందుకెళ్తున్నారు.

### మా కష్టాలు తీర్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ గడల..



మాది బూర్గంపాడు మండలం అంజనాపురం. ఎస్ఐ పరీక్షకు సన్నద్ధం అవుతున్నా. గ్రంథాలయానికి చేరుకోవాలంటే ఉదయాన్నే బయల్దేరాల్సి వచ్చేంది. దీంతో మధ్యాహ్నం భోజనాకి బాక్స్ తెచ్చుకోవడం ఇబ్బందికరంగా ఉండేది. అనేక సందర్భాల్లో తప్పని పరిస్థితుల్లో బయట తినాల్సి వచ్చేది. చదువు మధ్యలో బయటకు వెళ్లి తినడం వల్ల ఆసక్తి పోతుంది. హెల్త్ డైరెక్టర్ సార్ మంచి నిర్ణయం తీసుకుని మా లాంటి ఎంతో మందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి చేయూత ఇస్తున్నారు. 'జీఎస్ఆర్' మంచి భోజనం పెడుతున్నారు. టీ కూడా ఇస్తున్నారు. మా కష్టాలు తీర్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ గడల.

– ఎన్.శ్రీకాంత్, బూర్గంపాడు, ఎస్ఐ అభ్యర్థి

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

- ఖచ్చితంగా మార్పు, మార్కు ఉండేలా కృషి చేస్తా
- అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో శ్రమించడమే లక్ష్యం
- బీఆర్ఎస్ జాతీయ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కర్నే మురళి
- పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న మురళి
- శక్తివంచన లేకుండా అహర్నిశలు పార్టీ కోసం శ్రమించాలని రేగా హితవు



శామ్, ఏప్రిల్06కెరటం (ప్రతినిధి)

"నమ్మకాన్ని నిలబెట్టుకుంటా.. ఖచ్చితంగా మార్పు, మార్కు ఉండేలా కృషి చేస్తా.. అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో శ్రమించడమే లక్ష్యం.. పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ పథకాలపై వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తాం..." అని బీఆర్ఎస్ జాతీయ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కర్నే మురళి తెలిపారు.

బీఆర్ఎస్ జాతీయ పార్టీ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు గానూ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుని గురువారం సాయంత్రం కర్నే మురళి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా జిల్లాలో మారుమూల ప్రాంతాల్లోని ప్రజానీకానికి అందుతున్న కేసీఆర్ పథకాలు గురించి, అభివృద్ధి కార్యక్రమాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు పక్క ప్రణాళికలతో శక్తివంచన లేకుండా అహర్నిశలు పార్టీ కోసం శ్రమించాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు సూచించారు. రాబోవు ఎన్నికల్లో సోషల్ మీడియా సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. అనంతరం కర్నే మురళి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో శ్రమించి ఖచ్చితంగా మార్పు, మార్కు ఉండేలా కృషి చేస్తానని తెలియజేశారు. తనపై నమ్మకంతో బీఆర్ఎస్ జాతీయ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా నియమించిన బీఆర్ఎస్ పార్టీ పెద్దలకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా

# చర్యలు చేపట్టాలి

- జనసామార్థ్యం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలి
- తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు
- చుంచుపల్లి ఎంపీపీ బాధావత్ శాంతి
- ముందస్తు చర్యలలో భాగంగా సమీక్ష సమావేశం ఏర్పాటు
- తాగునీటిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో పూర్తి స్థాయిలో సమీక్షించిన ఎంపీపీ




శామ్, ఏప్రిల్06కెరటం (ప్రతినిధి)

ఈ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని, జనసామార్థ్యం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని చుంచుపల్లి ఎంపీపీ బాధావత్ శాంతి తెలిపారు. చుంచుపల్లి మండలంలోని అందరూ సర్పంచులు, ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులతో ఈ వేసవి నందు గ్రామపంచాయతీలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టుటలో భాగంగా ఎంపీపీ బాధావత్ శాంతి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు గ్రామపంచాయతీలలో త్రాగునీటి సమస్యలను, మిషన్ భగీరథ నీటి సరఫరా, స్థానిక సోర్సుల ద్వారా నీటి సరఫరా, చేతిపంపుల పనితీరు, గ్రామపంచాయతీలలోని మోటార్ల పనితీరును గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శుల ద్వారా పరిస్థితిని తెలుసుకోవడం జరిగినది. అనంతరం మిషన్ భగీరథ గ్రిడ్ ఇంట్రా విలేజ్ అందరితో సమిష్టిగా సంక్షిప్తంగా ప్రతిపాదనలు తయారు చేయించారు. ఈ వేసవిలో అన్ని గ్రామపంచాయతీలలో జన సమర్థం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో చలివేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిని మెరుగు విద్యాలత జడ్పీ సీఈవో, వనం కృష్ణ ప్రసాద్ తాసిల్దార్ చుంచుపల్లి, సకినాల రమేష్ ఎంపీడీవో, గుంటి సత్యనారాయణ ఎంపి ఓ, డీఈ గ్రిడ్ సాయిబాబా, డీఈ ఇంట్రా విలేజ్ శివయ్య, ఏఈ గ్రిడ్ మల్లికార్జున రావు, ఏఈ ఇంట్రా విలేజ్ వసంత, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు అందరు పాల్గొన్నారు.





## బండి సంజయ్ ని జైల్లోనే ఉంచాలి

### బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్

శామ్, ఏప్రిల్06కెరటం (ప్రతినిధి)

నిరుద్యోగులు, విద్యార్థులు టార్గెట్‌గా జరుగుతున్న లీకేజీ వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎంపీ బండి సంజయ్ పాత్ర ఉందని తేలిపోయిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.గురువారం పార్టీ కార్యక్రమంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షాపత్రాల లీకేజీలో పోలీసులు చేసిన విచారణలో బండి సంజయ్ అడ్డంగా దొరికిపోయారని, అలాంటి వ్యక్తికి రాజ్యాంగబద్దంగా సంక్రమించే ఏ పదవులకు అర్హత లేదని అన్నారు.పేద,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఎంతో మంది లక్షలకు లక్షలు ఖర్చులు చేస్తూ తమ పిల్లల చదువుల కోసం కష్టపడుతుంటే ఇలా లీకులకు ఒడి కట్టడం సమంజసం కాదని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న ఈ లీకుల వ్యవహారంలో నిష్పక్షపాత విచారణ జరగాలి అంటే సంజయ్ ని జైలులో ఉంచాలని,అక్కడే ఉంచి మాత్రమే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, రంజిత్, ఓంసాయి తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది

### కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ అబ్బయ్య

### రాసుపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం

శామ్, ఏప్రిల్06కెరటం (ప్రతినిధి)

అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని ఉచితనంగా అన్నదానాన్ని నిర్వహించి ఒక పూట అతి సామాన్య మనిషి కడుపు నింపే ప్రయత్నం చేయడం ఎంతో ఆనందంగా ఉందని కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ అబ్బయ్య అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని హనుమాన్ బస్తీలో హనుమాన్ జయంతి నీ పురస్కరించుకుని రాసపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో హనుమాన్ బస్తీ యూత్ వాంగ్డోత్ పరశు రాములు( చిన్న ) నాయకత్వంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు శ్రీరామచంద్రుడికి పరమ భక్తుడైన హనుమంతుని జయంతిని పురస్కరించుకొని యూత్ ఆధ్వర్యంలో ఇలాంటి సమాజ సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినంద నియమన్నారు. యువత చెడు వ్యసనాలకు పోకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఒక మంచి సంకేతికాన్ని ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జీవీకే మనోహర్, ,బొంతు రఘునాథ్, గుమ్మడి శీను ,జీడి కృష్ణ( బల్బుల కృష్ణ), బాలశౌరి, అంతోటి పాల్, వెంకట్ జాషువా, ఇమ్మంది ఉదయ్ కుమార్, బొంకూరి క్రాంతి, పాష, హనుమాన్ బస్తి యూత్ పాల్గొన్నారు.

